# పొలి....మేర

రోజుకో అమ్మాయి శవమై పొలిమేరలో కనిపించడం బాణామతి మంత్రమా? రాజకీయ తంత్రమా?

పొట్టేయుల్ల వనజ కథ

సూది పడ్తే విన్పడేంత నిశ్శబ్దం!

అందరి ముఖాల్లోను— ఆవేదన... ఆందోళన! వాళ్ళ చూపులన్నీ అక్కడే... అతడిపైనే!

అప్రయత్నంగా... వారి గుండెల్లో గగుర్పాటుతో — కూడిన— సన్నని ప్రకంపన.

ఒక్కసారిగా ఆగదిలో గాలి స్తంభించి పోయినట్లుగా ఊపిరాడనట్లు— నిటారుగా కర్రల్లా నీలుక్కుపోయి— గుడ్లెళ్ళబెట్టి చూస్తున్నారంతా.


పదునైన కత్తితో... ఉరి తీసేందుకొస్తున్న తలారిలా — ఓ భయంకరాకారుడు ఒక్కొక్క అడుగే వేసుకుంటూ — దగ్గరికి వస్తున్నాడు.

ఆ కత్తినిచూసి జడుసుకుని పారిపోనీకుండా — ఓ అరడజను మంది దృఢకాయులు — అతడ్ని కదల్నీకుండా — పెడరెక్కలు విరిచి పట్టుకున్నారు.

నిస్సహాయుడైన ఆ ఇరవయ్యేళ్ళ యువకుడు — పీకతెగిన కోడిపిల్లలా— ఆర్తనాదం చేస్తూ గిలగిలా తన్నుకుంటూ — గింజుకోసాగాడు.

భయకంపితుడైపోతున్న అతగాడ్ని నఖశిఖపర్యంతం పరీక్షిస్తూ— ఉక్కులాంటి హస్తాన్ని అతడి మాడుకేసి— బలంగా అణచిపెట్టి — తళతళలాడే ఆ కత్తిని జుట్టులోకి పోనించి — పెన్సిల్ చెక్కినట్లుగా — చకచకమని తన పనిని పది నిమిషాల్లో పూర్తి చేసుకుని ఇక నీపని కానీ మన్నట్లు దూరాన నించుని రః తంతుని దీక్షగా గమనిస్తున్న మరొకడికి సైగ చేశాడు.

వంకీలు తిరిగివున్న ఒత్తైన క్రాఫ్...తూ



ట్లు తూల్లుగా -నేలపైపడి గాలికి చెల్లాచెదరై పోతున్నాయి.

తనను 'జూ'లో జంతువుని చూస్తున్నట్లుగా నిల్చున్న అక్కడున్న వారందరివైపూ నున్నని గుండుతో నీరసంగా చూస్తున్నాడు.

వాళ్ళల్లో ఏఒక్కడైనా — కనీసం ఆవగింజంత– సానుభూతి– తనపై చూపించి–

ఈ చెరనుండి విడిపించగలరేమోనని అతడి ఆశ.

కనుసైగనర్థం చేసుకున్న ఆ ఆగంతకుడు— జేబులోంచి — ఓకొత్త బ్లేడునితీసి — దానికున్న రేపర్‌ను జాగ్రత్తగా— తీసి అవతల పడేసి — ముందుకొచ్చి నించున్నాడు.

ఆ బ్లేడును చూడగానే— వజవజా వణికిపోతూ 'వద్దు! నన్ను చంపద్దు.నన్ను చంపద్దు!'' ఏడుస్తున్నాడా యువకుడు.

అతడి కన్నీటికి కరిగిపోయే సమయం కాదది. అనుకున్న ప్రకారం వాళ్ళపని వాళ్ళు ముగించుకువెళ్ళి పోవాలి. అంతే.

తలని కదల్చకుండా గట్టిగా ఒడిసిపట్టి తెల్లటి ఆ గుండుపై బ్లేడును బలంగా గుచ్చాడు.

ఒక్కసారిగా చివ్వున రక్తం చిమ్మింది.

''అమ్మా!!.''ఆ గది గోడల్నిసైతం దాటిపోయిందా గావుకేక.

''వదలండి: నాబిడ్డనేం చెయ్యొద్దు. ముందు తలుపు తెరవండి.!'' దబదబమని తలుపులు బాదుతోంది అతడి ఆక్రోశంతో కడుపులోని ప్రేగు కదలిన ఆ కన్నతల్లి!

పని పూర్తయ్యేంత వరకూ — ఎవరూ నిల్చున చోటునుండి కదలకూడదు— అది ఆ ఇంటి యజమాని ఆజ్ఞ.

అందుకే అందరూ కిక్కురుమనకుండా — కుక్కిన పేనుల్లా బిక్కచచ్చి చూస్తున్నారు.

భూమిలోకి బరువుగా నాగలిని దింపినట్లు— ఆ బ్లేడుతో— బలంగా 'ప్లస్' ఆకారాన్ని గీసాడు. నెత్తుటి ముద్దలా మారిపోయిందా—గుండు.

వెనువెంటనే మరొకడు— నిమ్మకాయల్ని కోసి — ఆ రసాన్ని— మరో పాత్రలోవున్న — మూలికల కషాయాన్ని— ఆ గాయాలపై పోసి— మాలిష్ చేసినట్లు తలపై మర్దించసాగాడు.

యమ బాధంటే ఏమిటో ప్రత్యక్షంగా అనుభవిస్తున్న అతడు కాపాడమని గుక్క తిప్పుకోకుండా కేకలుపెడుతూనే వున్నాడు.

''ఇదిగో ఇప్పుడే చెబుతున్నా. మీరు వెంటనే ఈ తలుపులు తెరవకపోయారో నేనిప్పుడే తలబద్దలు కొట్టుకుని చస్తాను...''

ఆ మాటతో ... సీరియస్‌గా సిగరెట్ తాగుతూ దగ్గరుండి జరిపిస్తున్న ఆ ఇంటి యజమాని డిఆరిపెద్ద— ఫణిభూషణ్ — అక్కడున్న వాళ్ళతో మీపని ఆపకండి. అన్నట్లు సంజ్ఞ చేస్తూ తలుపుతీసి— ఆ దృశ్యాన్ని ఆమె కంటబడకుండా — ఆమెని మరో గదిలోకి తీస్కెళ్ళి బెడ్‌పై కూచో బెడుతూ.

''సుభద్రా! వాడంటే నీకేగాదు— నాకూవుంది బోలెడంత ప్రేమ. ఈ లక్షల ఆస్తికి ఏకైక వారసుడైన మన బాబు అలా అయిపోవడం....'''

''ఎలా రాసుంటే అలా జరుగుతుంది. గానీ.నా బిడ్డనిక చిత్రవధ చేయకండి.

ఇప్పటికే వాడు శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా చిత్రం అయిపోయాడు. పుట్టి బుద్దెరిగినప్పటినుండి — సుకుమారంగా పెరిగిన నా చిన్నారి తండ్రి

ఎన్నడైనా ఇన్ని బాధలను భరించాడా? ''ఆమెకి దుఃఖం ఆగలేదు.

ఫణి భూషణ్ సుభద్ర— ఒక్కగానొక్క కొడుకు కుమార్. డిగ్రీ చదువుతున్న అతడు షడన్‌గా పిచ్చిచేష్టలతో ఆ ఇంటిల్లిపాదినీ క్షోభకి గురిచేశాడు.

అతడిలో ఏదో తీరని కోరిక— మరేదో తెలియని ఆ...కలి నిస్పృహతో వేగిపోతూ— కనబడ్డ వాళ్ళందరిని పీక్కుతినేద్దామన్న కసితో ———మద గజంలా కదంతొక్కుతూ — అందరిపై విరుచుకుపడి పోతున్నతడిని — గదిలో బంధించక తప్పిందిగాదు.

ఎందరో డాక్టర్స్‌కి చూపించి మందులు వాడారు. నెలల తరబడి మెంటల్ హాస్పిటల్‌లో ట్రీట్‌మెంటిప్పించారు.

ఫలితం....శూన్యం.


ఇహ లాభంలేదనుకుని — ఇంటికి తీసుకువచ్చి మంత్రగాళ్ళని పిలిపించి మెడనిండా తాయెత్తులు కట్టించారు. కోళ్ళనీ, మేకపోతుల్ని బలిచ్చారు. కానీ అతడిలో మార్పు ఏమాత్రం రాలేదు. సరికదా ఇంకా తిరగబెట్టినట్లయింది ఆ పిచ్చి.

ఆఖరి అస్త్రంగా నాటువైద్యుల్ని పిలిపించి— మోటు చేష్టలతో అతడికి ప్రత్యక్ష నరకాన్ని చూపుతున్నారు. వాటితోనైనా అతడిలో గుణం కన్పడుతుందేమో నన్నఆశతో.

వారాలు గడిచి నెలల్లోకి పరుగులు తీస్తున్నా అతడిలో మార్పురాలేదు.

చిన్న పిల్లాడిలా బిగ్గరగా ఏడుస్తూ మరోసారి బఫూన్‌లా పగలబడి నవ్వుతుంటాడు.

ఎందుకు? నన్నెందుకిలా బంధించారు. ప్రేమగా దగ్గరకు తీసుకుని ఎవరూ నన్ను పలకరించరేం. పైగా కిటికీవూచలగుండా తిండిపడేస్తూ జాలిగా నన్నెందుకిలా చూస్తారు. అతడి అంతర్మథనంలో ఏదో ఆవేదన— క్రమంగా ఆ వేదన ద్వేషంగా మారి— కన్పడితే కరిచేయాలన్నంత కోపంతో — కిటికీలో కళ్ళుపెట్టి చూస్తున్నవారిపై మంచ



ంపైనున్న దిండూ దుప్పటితో సహా అందిన వస్తువునల్లా అందరిపైనా విసిరిసిరి కొట్టేవాడు.

ఫణిభూషణ్ .... ఎక్కడెక్కడో వాకబు చేసి — ఎన్నో ప్రయాసలకోర్చి అతి పెద్ద మంత్రగాడ్ని తీసుకొచ్చాడు.

రూంలో కెళ్ళాలని ప్రయత్నించినా సాధ్యపడలేదు. విండోలోంచి తలపెట్టి మాడాలన్నా గదిలోనుండి నానా బీభత్సం చేయసాగాడు కుమార్.

"మాశారా!నన్ను మంత్రాలు చదవనీకుండా ఆ పిశాచి రణరంగాన్ని సృష్టిస్తోంది."

"పిశాచా! ఆ మంత్రగాడన్న మాటకి ఉలిక్కిపడుతూ అడిగాడుఫణిభూషణ్.

"అవును. అది మామూలు పిశాచికాదు. కామ పిశాచి. అందుకేగా ఒంటిపైనున్న ఆ బట్టకూడా చింపి పోగులుపోస్తున్నాడు....!"

"మరిప్పుడెలా? ఎన్ని లక్షలు ఖర్చు చేసేందుకైనా వెనుకాడను. దాన్నెంటనే వదలగొట్టేందుకు ప్రయత్నించండి."

"అది మంత్రాలకు లొంగే ఘటంకాదు ఇలా దగ్గరికిరా!" అంటూ చెవిలో చెప్పిన ఆ మాటతో బిత్తరపోయాడు.

పదవికోసం ఎన్నో మర్డర్లు చేయించేందుకైనా వెనుదీయని ఫణిభూషణ్ ఆ ఒక్కమాటకే కలవరపడ్డాడు.

"భయపడకు. మనిషిని మనిషి పీక్కుతినే ఈ రోజుల్లో ఇదేం పెద్ద తప్పుకాదు.

"ఇలా... ఎన్నాళ్ళవరకు ...చెయ్యాలి!"

చెప్పలేం. ఎప్పుడు దాని ఆకలి తీరుతుందో అప్పుడే వెళ్ళిపోతుంది.

మీ అబ్బాయి — నాన్నా తలుపు తెరవండి నాకు కాలేజ్ టైమవుతోంది అని అన్నప్పుడు — ఇహ ఆపిశాచి శాశ్వతంగా వెళ్ళిపోయిందని మీరు నిర్ధారణ చేసుకుని నిర్భయంగా తలుపు తెరవండి. అంటూ వెళ్ళిపోయాడా మంత్రగాడు.

ఆలోచనలో పడిపోయాడు ఫణిభూషణ్.

ఇది వింటే నాభార్యా వొప్పుకోదు. ఏ ఆడదీ సహించదుకూడా. నాక్కావల్సిందల్లా, నా బాబు మామూలు మనిషవ్వాలి కొడుకు దిగులుతో మంచం పట్టిన సుభద్ర —ఆరోగ్యంగా లేచి తిరగాలి. అనుకున్నాడు.

ఆరోజే ట్రీట్‌మెంట్ పేరుతో ఆమెనో పెద్ద హాస్పిటల్‌లో అడ్మిట్ చేయించి తోడుగా మనిషి రంగిని వుంచాడు.

పనివాళ్ళంతా ఊరవతలనున్న గెస్టుహౌస్‌కి పంపేశాడు.

ఇల్లంతా నిశ్శబ్దమై పోయింది.

"ఒరేయ్ గంగులూ! కాళ్ళదగ్గరే నమ్మిన బంటులా పడున్న వాడితో రంగి కూతుర్ని పిలుచుకురమ్మని పంపాడు.

మరు క్షణంలోనే పరుగెట్టుకొచ్చింది. పెళ్ళై నెలకూడా కాలేదేమో ! మెళ్ళో పసుపుతాడు — కాళ్ళకు మెట్టెలు — కొత్తగా కొట్టొచ్చినట్లు కన్పడుతూ ఆమెలోని అందాన్ని మరింత రెట్టింపు చేస్తున్నాయి.

"నీ మొగుడింట్లో వున్నాడా!"

"లేడండీ. ఆషాఢమాసం కదండీ. నాల్రోజుల్లో ఊర్నొండొచ్చి తీసుకుపోతాడండీ. భర్త ఊహల్లో మెదలగానే సిగ్గుతో అప్పటికే దాని బుగ్గలు మందార మొగ్గల్లా ఎర్రబడ్డాయి.

"ఒక్కపూట ఈ టానిక్ తాగితే బాబు పిచ్చి మటుమాయమై పోతుందని డాక్టర్లంటున్నారే. వాడేమో తాగనని మొండి కేస్తున్నాడు.

నువ్వేలాగైనా మంచిమాటలు చెప్పి — వాడికి స్పూన్ మందు పట్టించావంటే ...నీకూ...నీకూ...యాభై వేలిస్తాను. ఈ మాటెవరితోనూ చెప్పక. మీ అమ్మకంగికి తెల్సినా నీదగ్గరుండి ఈ డబ్బులంతా లాక్కునేసి మీనాన్న చేతితో పోస్తుంది. వాడు తాగి తందనాలాడి అంతాతగలేస్తాడు.

వెయ్యి రూపాయల పేరింటేనే 'వామ్మో' అంటూ గుండెలపై చేయ్యేసుకుని నోరెళ్ళబెట్టేది ఇప్పుడు ఒకేసారి యాభైవేలు అంటూ బీర్వాలోంచి టీపాయ్ పై ఆ నోట్ల కట్టలన్నీ పేర్చగానే — అవిచూచి కళ్లు తిరిగినంతపనైంది.

ఈ డబ్బే గనక వుంటే నామావ పొలాల్లో బడి చాకిరి చేయాల్సినవసరంలేదు. వడ్డీల కిచ్చుకుంటూ జల్సాగా కాలుమీదకాలేసుకుని బ్రతకొచ్చు.

"అట్టాగేనండి. ఆ మందిలా ఇవ్వండి. నేపోసాస్తాను. ...

ఇప్పుడుగాదే. కాస్త చీకటిపడిన తర్వాత. నువ్విటొచ్చావంటే ఈ మందు డబ్బు రెండూ ముట్టజెబుతాను.

"సరే. మా అయ్యతో సిన్మాకన్జెప్పి బేగొచ్చేస్తా. అంటూ టీపాయ్ పైనున్న ఆ డబ్బుకేసి తిరిగి తిరిగి చూస్తూ వెళ్ళిపోయింది.

* * *

" బాబోయ్ తలుపు తెరవండి. నా ఒళ్ళంతా కొరికేస్తున్నాడు. నా మానాన్ని పచ్చి పుండును చేసేస్తున్నాడు. తలుపు తెరవండి. ..మీరిచ్చే ఆ డబ్బు నాకొద్దు. నన్నొళ్ళనివ్వండి. తలుపు. తెరవం...డి.

ఆ తెల్లారి జనం గుంపులుకట్టి చూస్తున్నారు. పొలిమేరల్లో పడున్న శవాన్ని.

ఆ అమ్మాయిని పిచ్చికుక్క కరచిందోఏమో. ఒళ్ళంతా కొరుకుళ్ళే. అనుకుంటున్నా

## కథలు



క్లాస్ టీచర్ బుజ్జిగాడ్ని ఆసక్తిగా అడిగింది "నీకెలాంటి కథలంటే యిష్టంరా బుజ్జీ?"

"మా నాన్న ఆఫీసునుండి ఆలస్యంగా వచ్చినప్పుడు మా అమ్మకు చెప్తాడే... అలాంటి కథలంటే ఇష్టం!" టక్కున చెప్పాడు బుజ్జిగాడు.

—ఎస్.బి.కళ్యాణి (బెండమూర్లంక)

రంతా.

చూశావా. గంగులూ. బాబు ఎంత ప్రశాంతంగా నిద్రపోతున్నాడో. ఎప్పుడైనా వాడలా పడుకునేవాడా? గుణం కన్పడుతోంది. నిద్ర పోతున్న కొడుకుని కిటికీలోంచి తృప్తిగా చూస్తుంటూ అన్నాడు ఫణిభూషణ్.

''రాత్రంతా ఏడ్చి ఏడ్చి అలసి పోయాడుగదా. బాబయ్యా. అంటూ మరో ఆడదాన్ని తీసుకొచ్చేందుకెళ్ళాడు ఊళ్ళోకి గంగులు.

రోజుకో శవం ఊరి పొలిమేరల్లో పడి వుంటోంది. ఇదేదో బాణామతి ప్రయోగం. అంటూ ప్రజలు హడలిపోతున్నారు.

కాదు. ఇదంతా ఎక్స్‌పెర్ట్ వాళ్ళపనే. సోదరులారా.ఇకనైనా కళ్ళు తెరచి ఈ సారైనా నన్ను గెలిపించారంటే ఈ ఊరి పొలిమేరల్లోనేకాదు గదా ఇళ్ళలో కూడా ఏ ఒక్క శవంకూడా మిగల్దు. నామాట నమ్మండి.

ఇది ఎలక్షన్ల ప్రచారం. ఎన్నికల్లో అమానుషం. అయినా అనుమానం వస్తే చేసి వాళ్ళందర్నీ అదుపులోకి తీసుకుంటూ గెస్ట్‌హౌస్‌లో ఫణిభూషణ్ ఏర్పాటు చేసిన విందు వినోదాల్లో మునిగితేలసాగారు.

కానీ! అసలు సంగతి కుమార్ గాఢంగా ప్రేమించిన అమ్మాయి అతడిని కాదని మరొకడిని పెళ్ళి చేసుకువెళ్ళిపోయిందని. ఆ షాక్‌కి తట్టుకోలేక— ఆడదంటేనే కసి— ద్వేషం అతడి అణువణువులోను వ్యాపించి ఓ శాడిస్టుగా మెంటల్‌గా మారిపోయాడని— ఎవరికీ తెలీదు.

ఇప్పటికి ఆ పొలిమేర చేను పచ్చగానే వుంది.!

చేనుని కంచె మేస్తుంటే కనిపెట్టేవాళ్ళెవరు.

*




డిజైన్: ఎల్.తారాబాలకృష్ణ (హైదరాబాద్)